క్లుప్తంగా

దుస్తుల పంపిణీ



పేదలకు దుస్తులు పంపిణీ చేస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు శిరిగుడు వాసు కుటుంబ సభ్యులు

భోగాపురం: వైఎస్సార్‌సీపీ నాయకుడు శిరిగుడు వాసు తన తండ్రి సన్యాసప్పుడు వర్ధంతి సందర్భంగా మండల కేంద్రంలోని సుమారు 300 మంది పేదలకు గురువారం చీరలు, లుంగీలు, తువ్వాళ్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రతి సంవత్సరం దుస్తులు పంపిణీ చేయడం ఆనందంగా ఉందన్నారు. కార్యక్రమంలో కుటుంబ సభ్యులు శిరుగుడు మాణిక్యం, కామేశ్వరి, అశోక్, సుహాసిని పాల్గొన్నారు.

వలంటీర్ పోస్టులకు ఇంటర్వ్యూలు



ఇంటర్వ్యూ నిర్వహిస్తున్న అధికారులు

నెల్లిమర్ల: నగర పంచాయతీ పరిధిలో వార్డు వలంటీర్ పోస్టులకు గురువారం ఇంటర్వ్యూలు నిర్వహించారు. 8వ వార్డు సచివాలయాల పరిధిలో ఖాళీగా ఉన్న ఏడు వలంటీర్ పోస్టులకు 15 మంది దరఖాస్తు చేసుకున్నారని కమిషనర్ పి. బాలాజీప్రసాద్ తెలిపారు. ఎంపికైన వారి జాబితాను త్వరలోనే ప్రకటిస్తామన్నారు. కార్యక్రమంలో నగర పంచాయతీ మేనేజర్ టీవీఎస్ విశ్వేశ్వరరావు, ఆర్ఐ ఎ. రాజ్యలక్ష్మి, సీనియర్ అసిస్టెంట్ పాపయ్యరాజు పాల్గొన్నారు.

మెప్మా అర్బన్ మార్కెట్ ద్వారా ఉపాధి



అర్బన్ మార్కెట్‌లో వస్తువుల ప్రదర్శన

నెల్లిమర్ల: మెప్మా అర్బన్ మార్కెట్ ద్వారా డ్వాక్రా సంఘ సభ్యులకు ఉపాధి లభిస్తుందని మెప్మా సీఎంఎం దన్నాన గోవిందరావు అన్నారు. నగర పంచాయతీ పరిధిలోని మొయిద జంక్షన్‌లో మెప్మా అర్బన్ మార్కెట్ గురువారం నిర్వహించారు. దీనిలో భాగంగా 25 సంఘాల సభ్యులు తయారు చేసిన ఉత్పత్తులు ప్రదర్శించారు. ఈ సందర్భంగా గోవిందరావు మాట్లాడుతూ, అర్బన్ మార్కెట్ ప్రదర్శన ద్వారా అన్ని వస్తువులు దొరికే అవకాశం ఉందని, దీని ద్వారా మహిళలు ఆర్థికంగా బలోపేతమవుతారని ఆశాభావం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో లైవ్లీహుడ్ స్పెషలిస్ట్ వేణుగోపాల్, సీఓ, ఆర్పీలు పాల్గొన్నారు.

అంగన్‌వాడీ కేంద్రాలు తెరిపించాలి



సమావేశంలో మాట్లాడుతున్న కమిషనర్ బాలాజీప్రసాద్

నెల్లిమర్ల: అంగన్‌వాడీ కేంద్రాలను వెంటనే తెరిపించాలని నగర పంచాయతీ కమిషనర్ పి. బాలాజీప్రసాద్ ఆదేశించారు. అంగన్‌వాడీ సిబ్బంది సమ్మెలో ఉన్న నేపథ్యంలో కలెక్టర్ ఆదేశాల మేరకు గురువారం స్థానిక నగర పంచాయతీ కార్యాలయంలో సచివాలయ కార్యదర్శులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, అంగన్‌వాడీలపై సమ్మెపై అప్రమత్తంగా ఉండాలన్నారు. సమ్మె కాలంలో అంగన్‌వాడీ కేంద్రాలు తెరిచేందుకు చర్యలు తీసుకుంటున్నామి చెప్పారు. ప్రభుత్వం అందజేసే మార్గదర్శకాలు, సూచనలను తప్పకుండా పాటించాలని సూచించారు. కార్యక్రమంలో కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

బీసీ సంక్షేమ వసతిగృహం తనిఖీ



బీసీ సంక్షేమ వసతిగృహ విద్యార్థులను ప్రశ్నిస్తున్న సీతారాం, జనార్దనరావు, తదితరులు

పూసపాటిరేగ: మండల కేంద్రంలోని బీసీ బాలుర వసతిగృహాన్ని గ్రామ సర్పంచ్ టొంపల సీతారాం, వైస్ సర్పంచ్ మహంతి జనార్ధనరావు గురువారం రాత్రి ఆకస్మికంగా తనిఖీ చేశారు. రాత్రి 8 గంటల వరకు విద్యార్థులు భోజనాలు చేయకపోవడాన్ని గుర్తించారు. గ్యాస్ అయిపోవడంతో వంట చేయలేదని వసతిగృహం సిబ్బంది స్వాతి, కుమారి తెలిపారు. మెనూ ప్రకారం భోజనాలు పెట్టడం లేదని గుర్తించారు. వసతిగృహ సంక్షేమ అధికారి శ్రీదేవి సమయపాలన పాటించడం లేదని, అందుబాటులో ఉండటం లేదని పలువురు తెలియజేశారు. ఇదిలా ఉంటే గ్యాస్ తీసుకువచ్చి వంట చేసి విద్యార్థులకు పెట్టేంతవరకు సర్పంచ్, వైస్ సర్పంచ్ అక్కడే ఉన్నారు.

రాష్ట్రంలో సంక్షేమ పాలన

- గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ఎమ్మెల్యే బడ్డుకొండ



చింతపల్లిలో లబ్ధిదారుకు సంక్షేమ పథకాలు వివరిస్తున్న ఎమ్మెల్యే బడ్డుకొండ అప్పలనాయుడు, తదితరులు

పూసపాటిరేగ: ముఖ్యమంత్రి జగన్ మోహన్‌రెడ్డి హయాంలో రాష్ట్రంలో సంక్షేమ పాలన సాగుతోందని ఎమ్మెల్యే బడ్డుకొండ అప్పలనాయుడు అన్నారు. మండలంలోని చింతపల్లి-2 సచివాలయం పరిధిలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంటింటికీ వెళ్లి నాలుగున్నరేళ్లలో ప్రభుత్వం మంజూరు చేసిన సంక్షేమ పథకాలను వివరించారు. అలాగే సంక్షేమ పథకాల వల్ల ఒక్కో కుటుంబానికి కలిగిన లబ్ధిని వివరిస్తూ, ముఖ్యమంత్రి సందేశంతో కూడిన బుక్‌లెట్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, సీఎం జగన్ మోహన్‌రెడ్డి ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలన్నీ నెరవేర్చారన్నారు. నాలుగు దఫాలుగా రుణమాఫీ పథకం అమలు చేసిన ఘనత జగనన్నకే దక్కుతుందని చెప్పారు. పేదల జీవన ప్రమాణాలు మెరుగుపరచడమే లక్ష్యంగా సీఎం సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నారని తెలిపారు. కులమతాలకు అతీతంగా, అవినీతికి తావులేకుండా పాలన సాగించడానికి సచివాలయ, వలంటీర్ వ్యవస్థలను తీసుకువచ్చి గాంధీ కలలు గన్న గ్రామస్వరాజ్యాన్ని తీసుకువచ్చారన్నారు. రాష్ట్రాభివృద్ధి కోసం నిరంతరం పాటుపడుతున్న సీఎం జగన్ మోహన్‌రెడ్డికి అండగా నిలిచి రాబోయే 2024 ఎన్నికలలో ముఖ్యమంత్రిగా మళ్లీ ఆశీర్వదించాలని కోరారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ ఎస్. సత్యనారాయణరాజు, సర్పంచ్ బర్రి మొసలి, జేసీఎస్ కన్వీనర్ మహంతి శ్రీనివాసరావు, ప్రజాప్రతినిధులు మహంతి జనార్ధనరావు, చినఅప్పన్న, పి.అప్పుడుదొర, బర్రి దాసు, ఎడ్ల రామకృష్ణ, టి. సీతారాం, మహంతి లక్ష్మణరావు, గుజ్జు సురేష్‌రెడ్డి, ఎంపీడీఓ ఎం.రాధిక, ఈఓపీఆర్‌డీ శ్రీనివాసరావు, ఏపీఓ రత్నమాల, ఏపీఎం పెంటంనాయుడు, తదితరులు పాల్గొన్నారు.

సంక్షేమమే జగనన్న అజెండా..

విజయనగరం రూరల్: సంక్షేమమే అజెండాగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహహన్‌రెడ్డి పాలన సాగిస్తున్నారని విజయనగరం ఎంపీపీ మామిడి అప్పలనాయుడు అన్నారు. మండలంలోని ద్వారపూడిలో గురువారం సాయంత్రం 'గడప గడపకు మన ప్రభుత్వం' కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీపీ అప్పలనాయుడు ఆధ్వర్యంలో అధికారులు, ప్రజా ప్రతినిధులు, వైఎస్సార్‌సీపీ నాయకులు ఇంటింటికీ వెళ్లి నాలుగున్నరేళ్లలో ప్రభుత్వం నుంచి మంజూరైన సంక్షేమ పథకాలు, గ్రామంలో చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలను వివరించారు. దీంతోపాటు ఒక్కో కుటుంబానికి కలిగిన లబ్ధిని తెలియజేస్తూ, ముఖ్యమంత్రి సందేశంతో కూడిన బుక్‌లెట్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కోలగట్ల మాట్లాడుతూ, సంక్షేమ పాలన అందిస్తున్న జగనన్నను మరోసారి ఆశీర్వదించాలని కోరారు. ఎంపీపీ అప్పలనాయుడు మాట్లాడుతూ, రూ. 80 లక్షలకు పైగా నిధులతో గ్రామంలో ప్రభుత్వ భవనాలు నిర్మించి ప్రజలకు అందుబాటులోకి తీసుకువచ్చినట్లు తెలిపారు. కార్యక్రమంలో జిల్లా విద్యా విభాగం, మానవ వనరుల సమన్వయ కర్త డి.మన్మథకుమార్, ఏఎంసీ మాజీ చైర్మన్ నడిపేన శ్రీనివాసరావు, ఎంపీడీఓ గంటా వెంకటరావు, ఈఓపీఆర్డీ డి.తిరుపతినాయుడు, మండల స్థాయి అధికారులు, వైఎస్సార్‌సీపీ నాయకులు, సచివాలయ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



లబ్ధిదారులకు బుక్‌లెట్లు పంపిణీ చేస్తున్న ఎంపీపీ అప్పలనాయుడు, తదితరులు

అభివృద్ధి పనులపై అవగాహన



కేంద్ర బృంద సభ్యులకు రికార్డులపై అవగాహన కల్పిస్తున్న సచివాలయ సిబ్బంది

భోగాపురం: మండలంలోని సవరవిల్లి పంచాయతీ పరిధిలో ప్రభుత్వం నిర్మించిన సచివాలయ, ఆర్‌బీకే, వెల్‌నెస్ భవన నిర్మాణాలపై కేంద్ర బృందం సభ్యులకు డ్వామా పీడీ ఉమాపరమేశ్వరి అధ్వర్యంలో సచివాలయ సిబ్బంది గురువారం అవగాహన కల్పించారు. అలాగే ఉపాధి పనులలో భాగంగా దల్లిపేటలో నిర్మించిన బీటీ రోడ్డు, నందిగాం పంచాయతీలో నిర్మించిన అమృత్ సరోవర్, మ్యాజిక్ సోకెజీలతో పాటు సచివాలయాల్లో పంచాయతీ కార్యదర్శులు నిర్వహిస్తున్న రికార్డులపై వివరించారు. కార్యక్రమంలో పీఆర్ రూరల్ జాయింట్ కమిషనర్ ఎం. శివప్రసాద్, డీఈ బంగారునాయుడు, ఏపీఎస్ఐఆర్‌డీ జేడీ వై. సుభాషిణి, ఎంపీడీఓ నీలం అప్పలనాయుడు, సర్పంచ్‌లు ఉప్పాడ విజయభాస్కరరెడ్డి, గరే మురళీమోహనరావు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

ఘనంగా పైడితల్లి చండీయాగం



చండీయాగం నిర్వహిస్తున్న వేదపండితులు

విజయనగరం టౌన్: ఉత్తరాంధ్రుల ఆరాధ్య దైవం, కోరిన కోర్కెలు తీర్చే కల్పవల్లి పైడితల్లి అమ్మవారి చండీయాగం స్థానిక రైల్వేస్టేషన్ వద్దనున్న అమ్మవారి వనంగుడిలో గురువారం ఘనంగా నిర్వహించారు. వేదపండితులు వెలువలపల్లి నరసింహమూర్తి, సాయి అమ్మవారికి యాగప్రక్రియను శాస్త్రోక్తంగా చేశారు. అనంతరం యాగ విశిష్టతను భక్తులకు వివరించారు. కార్యక్రమంలో అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

నివాళులు..

నెల్లిమర్ల: నగర పంచాయతీ పరిధిలోని జరజాపుపేటకు చెందిన వైఎస్సార్‌సీపీ సీనియర్ నాయకుడు మద్దిల శ్రీనివాసరావు ఇటీవల మృతి చెందారు. ఈ మేరకు గ్రామపెద్దలు గురువారం ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఇదిలా ఉంటే మృతుడి కుటుంబ సభ్యులకు జెడ్పీ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు రూ. 50 వేల ఆర్థిక సాయం చేసినట్లు నాగవంశం కార్పొరేషన్ డైరెక్టర్ మద్దిల వాసు తెలిపారు.

పుష్పాలంకరణలో వడ్డిపోలమ్మ



వడ్డిపోలమ్మ

విజయనగరం టౌన్: నగరంలోని శాంతినగర్‌లో కొలువైన వడ్డిపోలమ్మ గురువారం పుష్పాలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. అమ్మవారికి వివిధ రకాల పుష్పాలతో అలంకరించి, పట్టువస్త్రాలు సమర్పించారు. రాత్రి ఉత్సవవిగ్రహాన్ని ఊరేగించారు.

కొడుకు వేధిస్తున్నాడంటూ ఫిర్యాదు

విజయనగరం క్రైమ్: ఆస్తి కోసం కన్న కొడుకు వేధిస్తున్నాడని తల్లిదండ్రులు వన్‌టౌన్ పోలీసులను ఆశ్రయించారు. ఈ మేరకు వన్‌టౌన్ పోలీసులు గురువారం అందించిన వివరాలిలా ఉన్నాయి. స్థానిక కంటోన్మెంట్ సీబీ కాలనీలో నివాసం ఉంటున్న వృద్ధుడు రొక్కం గోపాలరావును ఆస్తికోసం కన్నకొడుకు సిద్ధార్థ వేధిస్తున్నాడు. మూడేళ్ల నుంచి ఆస్తుల కోసం సిద్ధార్థ తన తల్లిదండ్రులను బెదిరిస్తున్నాడు. ఇదివరకే అతనిపై ఒక ఫిర్యాదు నమోదైంది. ఇదిలా ఉంటే గోపాలరావు దంపతులిద్దరూ గురువారం ఆస్పత్రికి వెళ్లగా... సిద్ధార్థ ఇంటి తాళాలు పగులగొట్టి, డాక్యుమెంట్లు, బైక్ పట్టుకుని వెళ్లిపోయాడు. దీంతో బాధిత తల్లిదండ్రులు పోలీసులకు ఫిర్యాదు చేయగా.. ఎస్సై గోపాలరావు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

ఏకాగ్రతతో ఒత్తిడి దూరం

- సైకాలజిస్ట్ సుభాష్



సైకాలజిస్ట్ డాక్టర్ సుభాష్‌ను సత్కరిస్తున్న ప్రిన్సిపాల్ రామారెడ్డి, తదితరులు

డెంకాడ: ఏకాగ్రత, ప్రణాళికాబద్ధంగా ముందుకు సాగడం ద్వారా ఒత్తిడి జయించవచ్చని జీవీపీ మెడికల్ కాలేజ్ సైకాలజిస్ట్ డాక్టర్ సుభాష్ అన్నారు. జొన్నాడలో గల లెండి ఇంజినీరింగ్ కళాశాలలో మొదటి సంవత్సరం విద్యార్థులకు వ్యక్తిత్వ వికాస తరగతులు గురువారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన డాక్టర్ సుభాష్ మాట్లాడుతూ, విద్యార్థులు వ్యక్తిగత జీవితంలో ప్రణాళికాబద్ధమైన జీవనశైలి అలవర్చుకోవాలని సూచించారు. ఆహార నియమాలు కూడా పాటించాలని తెలిపారు. గతంలో జరిగిన దురదృష్టకరమైన సంఘటనలు, సందర్భాలను గుర్తు తెచ్చుకుని కొందరు ఒత్తిడికి గురవుతారని, ఇటువంటి అలవాటుకు వీలైనంత దూరంగా ఉండాలన్నారు. అనంతరం డాక్టర్ సుభాష్‌ను నిర్వాహకులు సత్కరించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డాక్టర్ వీవీ రామారెడ్డి, వైస్ ప్రిన్సిపాల్ టి.హరిబాబు, దుర్గాశైలజ, విద్యార్థులు, అధ్యాపకులు పాల్గొన్నారు.

మద్దతు ధర కల్పించడానికే ధాన్యం కొనుగోలు కేంద్రాలు



పూసపాటిరేగలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే బడ్డుకొండ అప్పలనాయుడు

- ఎమ్మెల్యే బడ్డుకొండ

పూసపాటిరేగ: రైతులకు మద్దతు ధర కల్పించడానికే ప్రభుత్వం ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసిందని ఎమ్మెల్యే బడ్డుకొండ అప్పలనాయుడు అన్నారు. మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాన్ని గురువారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ధాన్యం కొనుగోలు కేంద్రాలలో అత్యంత పారదర్శకంగా కొనుగోలు ప్రక్రియ సాగుతోందన్నారు. సాధారణ రకం క్వింటాకు రూ.2183, గ్రేడ్ ఎ రకానికి 2203 రూపాయలుగా ప్రభుత్వం మద్దతు ధర నిర్ణయించిందని చెప్పారు. తుఫాన్ ప్రభావంతో దెబ్బతిన్న వరిని కొనుగోలు చేయడానికి కూడా ప్రభుత్వం నుంచి అనుమతులు వచ్చాయన్నారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ ఎస్. సత్యనారాయణరాజు, మండల వ్యవసాయ అధికారి కె.నీలిమ, ప్రజాప్రతినిధులు మహంతి జనార్ధనరావు, మహంతి లక్ష్మణరావు, టి. సీతారాం, ఎడ్ల రామకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

కుమిలిలో...

మండలంలోని కుమిలిలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని జేసీఎస్ కన్వీనర్ మహంతి శ్రీనివాసురావు లాంఛనంగా ప్రారంభించారు. కార్యక్రమంలో గుజ్జు సురేష్‌రెడ్డి, గాబు సూరప్పన్నరెడ్డి, రైతు ఉత్పత్తిదారుల సంఘం సీఈఓ ప్రభాకర్, తదితరులు పాల్గొన్నారు.

అమ్మవార్లను దర్శించుకున్న డిప్యూటీ స్పీకర్



అమ్మవారిని దర్శించుకుంటున్న డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్రస్వామి

విజయనగరం: నగరంలోని కొత్తపేట ప్రాంతంలో వేంచేసి ఉన్న బొబ్బిలి పోలమ్మ, దుర్గమ్మ అమ్మవార్లను డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్రస్వామి గురువారం దర్శించుకుని, ప్రత్యేక పూజలు చేశారు. బొబ్బిలి పోలమ్మ ఆలయ 48వ వార్షికోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కోలగట్ల మాట్లాడుతూ, ప్రజలందరిపై అమ్మవారి ఆశీస్సులుండాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ ఎస్‌వీవీ రాజేష్, ఆలయ అభివృద్ధి కమిటీ ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

చికిత్స పొందుతూ మహిళ మృతి

విజయనగరం క్రైమ్: చికిత్స పొందుతూ మహిళ మృతి చెందిన సంఘటన గురువారం చోటుచేసుకుంది. దీనికి సంబంధించి టూటౌన్ పోలీసులు అందించిన వివరాలిలా ఉన్నాయి. స్థానిక వైఎస్సార్ నగర్‌లో నివాసం ఉంటున్న వై.దేవి (31) గత నెల 8న ఇంటి ఆవరణలో కర్రల పొయ్యిపై వంట చేస్తూ, ప్రమాదవశాత్తూ కాలిపోయింది. వెంటనే కుటుంబ సభ్యులు ఆమెను జిల్లా కేంద్రాస్పత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ గురువారం మృతిచెందింది. దేవీ భర్త కిరణ్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు టూటౌన్ ఎస్సై షేక్ శంకర్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

రెల్లివలస విద్యార్థుల ప్రతిభ



స్కూల్‌గేమ్స్ పోటీల విజేతలతో పాఠశాల సిబ్బంది

పూసపాటిరేగ: మండలంలోని రెల్లివలస జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థులు రాష్ట్రస్థాయి స్కూల్‌గేమ్స్‌లో విజేతలుగా నిలిచారు. కబడ్డీలో సీహెచ్ భానుప్రసాద్, పి. యమున, కె.కావ్య.. త్రోబాల్‌లో వి. శ్రీను ప్రతిభ కనబరిచారు. దీంతో విద్యార్థులను హెచ్‌ఎం పి. సురేష్‌నాయుడు, తదితరులు గురువారం ప్రత్యేకంగా అభినందించారు.

పరిమళించిన మానవత్వం

- వృద్ధుడిని అక్కున చేర్చుకున్న 'ఏటీకే'



వృద్ధుడికి భోజనం పెడుతున్న ఖలీల్‌బాబు కుమారుడు అహ్మద్

విజయనగరం టౌన్: మానవత్వం ఆదుకుంది. ఓ వృద్ధుడిని అక్కున చేర్చుకుని అన్నం పెట్టింది. కొద్ది రోజులుగా బాబామెట్ట విజ్జీ స్టేడియం సమీపంలో ఓ వృద్ధుడు తచ్చాడుతూ, స్థానికులు ఏమైనా ఇస్తే తింటూ కాలం గడుపుతున్నాడు. మంచులో అవస్థలు పడుతున్న వృద్ధుడిని లిఫ్టింగ్ హ్యాండ్స్ సేవా సంఘ ప్రతినిధులు శ్రీనివాసరావు, మనోజ్ రమ్యవర్మ గుర్తించి ఆహారమందించారు. అనంతరం బాబామెట్టలోని ఏటీకే వెలుగు వృద్ధాశ్రమ నిర్వాహకుడు డాక్టర్ ఖలీల్‌బాబుకు సమాచారమందించారు. వెంటనే ఖలీల్‌బాబు కుమారుడు అహ్మద్ వచ్చి వృద్ధుడిని ఆశ్రమానికి తీసుకెళ్లి సపర్యలు చేశారు.

నగర అభివృద్ధే ధ్యేయంగా శంకుస్థాపనలు



10వ డివిజన్‌లో శంకుస్థాపన చేస్తున్న నగర మేయర్ విజయలక్ష్మి, డిప్యూటీ మేయర్ శ్రావణి

- మేయర్ వెంపడాపు విజయలక్ష్మి

విజయనగరం: మున్సిపల్ కార్పొరేషన్‌లో అన్ని ప్రాంతాల అభివృద్ధే ధ్యేయంగా శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేస్తున్నట్లు నగర మేయర్ వెంపడాపు విజయలక్ష్మి, డిప్యూటీ మేయర్ కోలగట్ల శ్రావణి అన్నారు. నగరంలోని 10వ డివిజన్ ప్రాంతంలో రూ.20 లక్షలతో రోడ్లు, కాలువల నిర్మాణాలకు గురువారం శంకుస్థాపనలు చేశారు. అదేవిధంగా బొండెలగూడెంలో రూ.7.50 లక్షలతో పార్కు నిర్మాణానికి శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో గుర్తించిన ప్రజా సమస్యలను తీర్చడంలో భాగంగా శంకుస్థాపనలు చేయడం జరుగుతోందన్నారు. ఇందులో భాగంగా 10వ డివిజన్‌లో కాలువలు, రోడ్ల నిర్మాణాలు చేపడుతున్నట్లు తెలిపారు. ప్రజావసరాలు తీర్చడమే లక్ష్యంగా డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్రస్వామి ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నారన్నారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నాయకులు నాయిన మహేష్, తదితరులు పాల్గొన్నారు.

ప్రజా సంక్షేమానికి పెద్దపీట

- సచివాలయ వ్యవస్థతో ఇంటి వద్దకే ప్రభుత్వ సేవలు
- డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్రస్వామి



సచివాలయ భవనాన్ని ప్రారంభిస్తున్న డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్రస్వామి

విజయనగరం రూరల్: నాలుగున్నరేళ్ల వైఎస్సార్‌సీపీ పాలనలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి ప్రజా సంక్షేమానికి పెద్దపీట వేశారని డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్రస్వామి తెలిపారు. విజయనగరం మండలం ద్వారపూడి గ్రామంలో రూ. 80 లక్షల నిధులతో నిర్మించిన గ్రామ సచివాలయ భవనం, రైతుభరోసా కేంద్రం, వెల్‌నెస్ కేంద్ర భవనాలను ఎంపీపీ మామిడి అప్పలనాయుడు, ఏఎంసీ చైర్‌పర్సన్ నడిపేన శోభార్గవిలతో కలిసి గురువారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా నిర్వహించిన సమావేశంలో డిప్యూటీ స్పీకర్ కోలగట్ల మాట్లాడుతూ, నాలుగున్నరేళ్లలో అవినీతికి తావులేకుండా సంక్షేమ పథకాలు, ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టిన ఘనత ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డికే దక్కుతుందన్నారు. 2019 ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీలను నూటికి నూరు శాతం అమలు చేశారని చెప్పారు. గ్రామ సచివాలయ వ్యవస్థ దేశానికే ఆదర్శంగా నిలిచిందని తెలిపారు. గ్రామాల్లో 24 గంటలూ వైద్యసేవలు అందేలా వెల్‌నెస్ కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు చెప్పారు. రైతులకు గ్రామాల్లోనే ఎరువులు, విత్తనాలు, క్రిమి సంహారక మందులు దొరికేలా రైతుభరోసా కేంద్రాలను నిర్మించినట్లు తెలిపారు. అలాఏ గ్రామంలో 122 మంది లబ్ధిదారులకు ఇళ్ల పట్టాలు అందించామన్నారు. కార్యక్రమంలో జిల్లా విద్యా, మానవ వనరుల సమన్వయకర్త డోల మన్మథకుమార్, జెడ్పీటీసీ సభ్యుడు కెల్ల శ్రీనివాసరావు, వైస్ ఎంపీపీ కర్రోతు నారాయణ, ఎంపీడీఓ గంటా వెంకటరావు, ఏఎంసీ మాజీ చైర్మన్ నడిపేన శ్రీనివాసరావు, జొన్నవలస పీఏసీఎస్ అధ్యక్షుడు కెల్ల త్రినాథ్, సర్పంచ్ ఆదిలక్ష్మి, పలు గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీ సభ్యులు, మండల స్థాయి అధికారులు, వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.